


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 22 నవంబర్ 2025 పేజీలు 10


### తెలంగాణ–ఈశాన్య రాష్ట్రాల సినీ బంధానికి నాంది

# చిత్రోత్సవ వేడుకలు

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



.సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐ మ్యాక్స్ థియేటర్‌లో తెలంగాణ –నార్త్ ఈస్ట్ కనెక్ట్” రెండు రోజుల చిత్రోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచ్చేసి,చిత్రోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన త్రిపుర చిత్రమైన “యార్వింగ్” తొలి ప్రదర్శనను ఆయన ప్రత్యేకంగా వీక్షించారు. ఈ చిత్రానికి జాతీయ పురస్కార గ్రహీత ఫాదర్ జోసెఫ్ దర్శకత్వం వహించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలు,తెలంగాణ రాష్ట్రాలమధ్య సాంస్కృతిక,సాంకేతి, యువశక్తి,మహిళా సాధికారత,ఐ.టి.,ఆరోగ్య రంగాల్లో విస్తృత భాగస్వామ్యానికి ఈ వేదిక తోడ్పాడుతుందన్నారు. ఈశాన్య భారత వైవిధ్యం,తెలంగాణ చైతన్యం కలిస్తేనే మరింత బలోపేతమైన జాతీయ ఐక్యత సాధ్యమవుతుందన్నారు. “సినీమా సరహద్దులు లేని భాష,అది ప్రాంతాలుభాషలు,జాతులుదాటి మనుషులను ఏకం చేస్తుంది”అని ఆయన అన్నారు. డిజిటల్ మీడియాద్వారా అడివి కొండల్లోని దూర గ్రామాలవరకు

మిగతా 2లో

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

## ఎమ్మెల్యే కెపి వివేకానంద్



కొంపల్లి, మేజర్ న్యూస్ : ప్రజాసంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ షిర్డీ హిల్స్ కాలనీలో సుమారు 42 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న ఎనిమిది సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఇవే అభివృద్ధికి తారకమంత్రమని, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిర్డీ హిల్స్ అధ్యక్షులు బండ మహేందర్, జనరల్ సెక్రటరీ దినేష్, కోశాధికారి కె.వినోద్ యాదవ్, శోభా నాయక్ , శైలజ, సురేందర్ రావు, నగేష్, మేకల రమేష్, రవి, అనిల్, రాజు, ప్రభాకర్, విష్ణు, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపులు గౌడ్, శశిధర్ ముదిరాజ్, బ్రహ్మానంద చారి, పాపిరెడ్డి, ఆజం, బ్రహ్మానంద చారి, బీఎస్ఆర్ నాని, మెట్ల శ్రీను, విఠల్, నాగరాజు, ముంతాజ్, గిరి, మనోజ్, కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, హనుమంతు, సాయిలు యాదవ్, బీరప్ప యాదవ్, పండరి, సంతోష్ యాదవ్, హనుమంత్ యాదవ్, క్రిష్ణ, శ్రవణ్, నాగేందర్ యాదవ్, మహిళా నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్ల కోసం కలెక్టరేట్ ముట్టడి

- హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట తీవ్ర ఆందోళన
- బారికేడ్‌లను నెట్టుకుంటూ ముందుకు వెళ్లిన ఆర్ కృష్ణయ్య
- పార్టీల పరంగా ఇస్తే సహించం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్థానిక సంస్థలలో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ వేలాదిమంది బీసీ విద్యార్థులు శుక్రవారం హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడి చేసి భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనకు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ అధ్యక్షులు పగిళ్ళ సతీష్, సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శన ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ బీసీలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం మాట మార్చి పార్టీ పరంగా ఇస్తామంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

హైకోర్టులో కేసు గెలుస్తుంది – కేసు గెలవడానికి బలమైన ఆధారాలు ఉన్నవి. అలాగే పార్లమెంటులో ఇండియా కూటమి 240 మంది ఎంపీలు ఉన్నారు. వారు పార్లమెంట్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు. ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50 శాంతం సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50 శాతం సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
శనివారం
22 నవంబర్ 2025

# ఉత్సాహంగా ముగిసిన తెలంగాణ ఈశాన్య క్రీడా మహోత్సవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ నార్త్ : ఈస్ట్ కనెక్ట్ కార్యక్రమాల భాగంగా రాష్ట్రంలో నిర్వహించిన క్రీడా మహోత్సవం ఉత్సాహభరితంగా సాగింది. హైదరాబాద్‌లోని గోపీచంద్ అకాడమీలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలకు గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ప్రారంభ గౌరవం వహించారు. బాయ్స్, గర్ల్స్ విభాగాల్లో తెలంగాణ ఈశాన్య రాష్ట్రాల జట్లు తలపడగా, క్రీడావేదికలో పోటీ స్ఫూర్తి ఉట్టిపడింది. గ్రామీణ క్రీడలకు రెండు ప్రాంతాలకు ఉన్న బలమైన పునాది, క్రీడా సంస్కృతిలోని అనుబంధాన్ని ప్రతిబింబిస్తోందని గవర్నర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి, అధికారులు, గోపీచంద్ అకాడమీ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు. తదుపరి గచ్చిబౌలి స్టేడియంలో నార్త్ ఈస్ట్ తెలంగాణ స్పోర్ట్స్ ఎంటర్‌ప్రెన్యూర్స్, క్రీడా జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈశాన్య రాష్ట్రాల అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీతల ఆధ్వర్యంలో ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, సెపక్ తక్రా, టేబుల్ టెన్నిస్ వంటి విభాగాల్లో ప్రత్యేక కోచింగ్ క్లినిక్స్ ఏర్పాటు చేశారు. గచ్చిబౌలి మెయిన్ స్టేడియంలో ఫుట్‌బాల్ పోటీలు ఆకర్షణగా నిలిచాయి. మహిళల విభాగంలో తెలంగాణ జట్టు 2, 0 తేడాతో ఈశాన్య జట్టుపై గెలుపొందగా, పురుషుల విభాగంలో ఈశాన్య రాష్ట్రాల జట్టు 2 , 0తో తెలంగాణపై విజయాన్ని నమోదు చేసుకుంది. ఈ పోటీలను ఇండియన్ ఫుట్‌బాల్ లెజెండ్ బూటియా, చైర్మన్ శివసేనారెడ్డి ప్రారంభించారు.విజేతలకు మిజోరం క్రీడాశాఖ మంత్రి లౌలింగ్ లోవా హమారా, క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి, ఈశాన్య రాష్ట్రాల అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు బహుమతులు అందజేశారు.

# పోలీస్ సిబ్బంది నైపుణ్యాభివృద్ధి శిక్షణను పరిశీలించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ శుక్రవారం తమ పోలీస్ సిబ్బందికోసం నిర్వహిస్తున్న “ఒక గొప్ప మార్పునకు ఇదే శ్రీకారం” అనే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించి ,పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నగరంలోని పేట్లబురుజు,ఛెలాపురాలోని సి.టి.సి. శిక్షణా కేంద్రాలకు ఆకస్మాత్తుగా సందర్శించుచి,అక్కడ శిక్షణ జరుగుతున్న తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి హోంగార్డు స్థాయినుంచి ఎస్.ఐ.స్థాయివరకు సుమారు 350 మంది పోలీస్ సిబ్బంది రెండు కేంద్రాల్లో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ డివిజన్,మీర్‌చౌక్ డివిజన్,కార్ హెడ్ క్వార్టర్, హోంగార్డ్ ఆఫీస్ సిబ్బందితోపాటు మహిళా కానిస్టేబుళ్లుకూడా ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా శిక్షణకు హాజరైన సిబ్బందితో మాట్లాడి,వారి అనుభవాలను అడిగితెలుసు కున్నారు. శిక్షణ ఇస్తున్న విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం,ఆయన సంతృప్త వ్యక్తం చేశారు. శిక్షణ నాణ్యత,సిబ్బంది భాగస్వామ్యంపై ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ క్వార్టర్స్ డి.సి.ప. రక్షిత కృష్ణమూర్తి,అడిషనల్ డి.సి.పి.లు బి. కిష్టయ్య,ఎన్.భాస్కర్‌లు తదితరులు పాల్గొన్నారు

# 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్ల కోసం కలెక్టరేట్ ముట్టడి

**మొదటి పేజి తరువాయి :**అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున కోర్టులో కేసు గెలుస్తుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలనీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ “బంద్” కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చినట్లుగానే రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నేతలు జి అనంతయ్య, రాజేందర్, శివ కుమార్ యాదవ్, అరవింద్ స్వామి, నిమ్మల వీరన్న , నిఖిల్ పటేల్, ప్రీతం తదితరులు పాల్గొన్నారు

# సమాజ హితం కోరుతు సామాజిక సేవ చేసే ప్రతి ఒక్కరు మాధవుడే

## కృష్ణ గోపాల సేవా సమితి కార్యాలయం ప్రారంభోత్సవంలో కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించే ప్రతి ఒక్కరు మాధవుడేనని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా కృష్ణ గోపాల సేవా సమితి సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమన్నారు. ఎల్బీనగర్ చింతల్‌కుంట ఆగమయ్యనగర్ కాలనీలో కృష్ణ గోపాల సేవా సమితి ( మానవునిలోనే మాధవుడు ఉంటాడు ) కార్యాయం ప్రారంభోత్సవానికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ముఖ్య అతిధిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా గోపాల సేవా సమితి సభ్యులు సంజయ్‌కుమార్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమితి సామాజిక సేవా కార్యక్రమాలలోభాగంగా అనాధాశ్రమాలు, వికలాంగ పాఠశాలలు, వృద్ధాశ్రమాలలో అన్నదానాలు నిర్వహించడం, అనాధలకు కావాల్సిన రేషన్ సరుకులు, దుస్తులు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. కృష్ణ గోపాల సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షులు నరోత్తమ్ కుమార్‌లు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలలో అన్నదానాలు, రేషన్ సరుకులు, దుస్తుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి అమవాస్య రోజున కాలనీలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు సచిన్ అగర్వాల్, మనోజ్ అగర్వాల్, కుష్ అగర్వాల్, శ్రీ కాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# క్రియేటివ్, డిజైన్ కెరీయర్స్ వైపు విద్యార్థులు మొగ్గు

### - వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ ప్రొఫెసర్ షాలీన్ శర్మ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: : క్రియేటివ్, డిజైన్ కెరీయర్స్ వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారని వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ ప్రొఫెసర్ షలీన్ శర్మ తెలిపారు. వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ (డబ్ల్యుయూడీ) హైదరాబాద్‌లో కౌన్సిలర్ల కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు నిర్వహించింది. ఈ సందర్భంగా షాలీన్ శర్మ మాట్లాడుతూ దశాబ్దాలుగా దేశ విద్యా వ్యవస్థలో ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్ వంటి సంప్రదాయ కోర్సులే ప్రధానంగా ఉన్నాయన్నారు. అయితే, ఈ పరిస్థితి వేగంగా మారుతుందన్నారు. డిజైన్, ఫ్యాషన్, యానిమేషన్, క్రియేటివ్ టెక్నాలజీ వంటి పూర్వం అనూహ్యంగా భావించిన రంగాల వైపు యువత అధిక సంఖ్యలో ఆకర్షితులవుతున్నారని తెలిపారు. తెలంగాణలో డిజైన్ విద్య ప్రాధాన్యం, అవకాశాలు, విద్యార్థులు ఈ రంగాల వైపు వేగంగా మొగ్గు చూపుతున్న తీరును విశదీకరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని వెయ్యికి పైగా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కౌన్సిలర్లతో ఈ కార్యక్రమం కలిసి పని చేసి, మారుతున్న కెరీర్ ధోరణులు, క్రియేటివ్ రంగాలపై పెరుగుతున్న ఆసక్తిని చర్చించింది. డిజైన్ విద్య జెన్ జెడ్ ఆశయాలను ఎలా ప్రభావితం చేస్తోంది. హైదరాబాద్ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా వేగంగా ఎదుగుతున్న నేపథ్యంలో నైపుణ్యం గల డిజైన్ ప్రొఫెషనల్స్‌కు పెద్ద ఎత్తున డిమాండ్ పెరిగింది. పరిశ్రమలో ఉన్న ఈ ప్రతిభా లోటును భర్తీ చేయడానికి, భవిష్యత్‌కు సిద్ధమైన పాఠ్య ప్రణాళిక, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, పరిశ్రమకు అనుసరణీయం అయ్యే శిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దడమే వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ లక్ష్యం.

### తెలంగాణ–ఈశాన్య రాష్ట్రాల సినీ బంధానికి నాంది

# చిత్రోత్సవ వేడుకలు



**మొదటి పేజి తరువాయి :**కూడా తెలుగు సినీమాలు చేరి వీపరీతమైన ఆదరణను పొందుతున్నాయన్నాయని,ఇది సినీ శక్తికి తగిన నిదర్శనమన్నారు. త్రిపుర,మణిపూర్,అస్సాం తదితర రాష్ట్రాల కథలు,సంస్కృతి దేశ వ్యాప్తంగా మరింత గుర్తింపు పొందాలని అభిలాషిస్తు ఈ చిత్రోత్సవంద్వారా సహ –నిర్మాణాలు,సాంకేతిక మార్పిడి, సృజనాత్మక ప్రయోగాలు పెరగాలని ఆయన సూచించారు. హైదరాబాద్ సృజనాత్మకతకు కేంద్ర బిందువై ఏదుగుతున్న నేపథ్యంలో ఈ చిత్రోత్సవం రెండు ప్రాంతాల సినీ ప్రపంచాలమధ్య దీర్ఘకాలిక బంధాలకు పునాది వేస్తుందన్నారు. ప్రారంభంలో రాష్ట్ర సి.ఐ.పి.ఆర్. స్పెషల్ ఎం.డి. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిహెచ్. ప్రియాంక ప్రతినిధులను,అథితులకు ఘన స్వాగతం పలికి, టజీఎఫ్‌డిసి లక్ష్యాల,పరిధిని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి,టిజీఎఫ్‌డిసి చైర్మన్ దిల్‌రాజు, ప్రిన్సిపల్ సెక్రెటరి దానా కిశోర్, ఐ.అండ్ పి.ఆర్. డైరెక్టర్ కిశోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్,ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధులు,దర్శకులు,సినీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హెచ్ %ఓ% ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవా రం కళాశాల ఆవరణలో 'మెగా ప్లాంటేషన్ డ్రైవ్' ను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి గ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కళాశాల ప్రాంగణంలోని రావి వృక్షాన్ని మాతృవృక్షంగా నామకరణం చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే,
విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఖాళీ స్థలాలలో విరివిగా మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వా మ్యం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ విద్యార్థు లు మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించడంలో కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ %ఓ% ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అనూష జైన్, సీనియర్ మేనేజర్ గగ్లాని మిథిలేష్ పాల్గొన్నారు. సంస్థలోని వందమంది వాలంటీర్లు తమ జీతం నుండి కొంత భాగాన్ని ఈ కార్యక్రమానికి విరాళంగా అందించి, కళాశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవ ల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి పాల్గొని పచ్చదనం విస్తరణ ప్రాధాన్యతను వివరించారు. హెచ్ %ఓ% ఆర్ బ్లాక్ ప్రతినిధులు ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మరియు సిజిఆర్ అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మా రెడ్డికి జ్ఞాపికలను అందజేశారు. వందలాది మొక్కలు నాటడంతో కళాశాల ప్రాంగణం పచ్చదనంతో,



ఆహ్లాదకరంగా మారింది. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, డిగ్రీ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వాలంటీర్లతో పాటుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరు శురాం రెడ్డి, రావుల అంజయ్య, ఎన్.వీరేశం యాదవ్, టీఎన్ కృష్ణ గౌడ్, జేఏసీ వెంకన్న, భాగ్యానంద్ రావు,అమీనుద్దీన్, మేకలరాము యాదవ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ దినేష్, మండలి చిన్న యాదవ్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రోడ్డు నిర్మాణం పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాంధీనగర్ డివిజన్, అశోక్ నగర్ లోని ఏ బీ హెచ్ కాలనీలో సుమారు రూ:22 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న విడిసిసి రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం ఉదయం గాందీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ గారు ఇంజనీరింగ్ అధికారులు,కాలనీ వాసులు మరియు బిజెపి నాయకులతో కలిసి పర్యవేక్షించారు. వివేక్ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం వెనకాల నుండి కాలనీ వరకు చాలా కాలంగా రోడ్డు నడవలేని స్థితిలో వుందని,వాహన దారులు,కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ చేసిన ఫిర్యాదుతో ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు.కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, శుక్రవారం మొదలైన రోడ్డు నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసి కాలనీ వాసులకు, ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు.డివిజన్ లోని మరికొన్ని చోట్ల తమకు అందిన ఫిర్యాదుల మేరకు రొడ్డు మరమత్తూ పనులను చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ గారు వివరించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గీత,అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్,కాలనీ వాసులు విశ్వనాథ్,విఠల్ రావు,రామ్ కిషోర్,కాంతి, శ్రీకాంత్ మరియు బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయిచంద్, శ్రీకాంత్,దామోదర్,పి.నర్సింగ్ రావు,శివ కుమార్, ఎం. ఉమేష్, సురేష్ రాజు,ఆనంద్ రావు, శ్రీనివాస్ యాదవ్, రాజేందర్,నీరజ్,రఘు యాదవ్, జ్ఞానేశ్వర్,సంయుక్త రాణి తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో శివకృష్ణకు పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శివకృష్ణ ముచ్చకాయల డాక్టరేట్ కు అర్హత సాధించారు. సెమీ-సాలిడ్, లిక్విడ్ డోసేజ్ ఫార్ములేషన్ల కోసం మల్టీవియారిట్ విధానాన్ని ఉపయోగించి గ్రీన్ క్రోమాటోగ్రాఫిక్ పద్ధతుల అభివృద్ధి'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణు నందిమల్ల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. బీటామెథాసోన్ డిప్రొపియోనేట్, కెటోకొనజోల్, ఫ్లూసినోలోన్ అసిటోనైడ్, మైకోఫెనోలేట్ మోఫిటిల్ విశ్లేషణ కోసం డిజైన్ ద్వారా నాణ్యత సూత్రాల ఆధారంగా పర్యావరణ అనుకూలమైన, ఖచ్చితమైన, సమయానుకూలమైన క్రోమాటోగ్రాఫిక్ పద్ధతులను డాక్టర్ శివకృష్ణ అభివృద్ధి చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ పద్ధతులు అశుద్ధ ప్రొఫైలింగ్, స్థిరత్వ పరీక్ష, మిశ్రమ పరీక్ష విశ్లేషణలో మెరుగుదలను అం దిం చ డమే గాక, ప్రమాదకర ద్రావకాల తగ్గింపు, ఖర్చు, విశ్లేషణ సమయాన్ని అనుమతిస్తాయన్నారు.అన్ని పద్ధతులు యూఎస్ పీ, ఐసీహెచ్ మార్గదర్శకాల ప్రకారం ధృవీకరించబడడమే గాక, గ్రీన్ అనలిటికల్ మెట్రిక్ లను ఉప యోగించి అంచనా వేసి, వాటి పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం ఎల్సీ-ఎం ఎస్ ఉపయోగించి తెలియని ఒత్తిడి మలినాలను కూడా గుర్తించడమే గాక, అభివృద్ధి చెందిన పద్ధతుల దృఢత్వం, స్థిరత్వాన్ని సూచించే సామర్థ్యాన్ని బలోపేతం చేశాయన్నారు. డాక్టర్ శివకృష్ణ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆప్రకటనలో పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: HAYATH NAGAR.**
**O.S. No. 1018 of 2025**

**Between :**
(1). Smt.PUSULURI NIRMALA, W/o. Late. PUSULURI RAMU, aged about 51 years, Occ: House wife, R/o.Plot No.13, Laxma Reddy Palem, Near Maytri Kuteer, Pedda Amberpet, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State-501 505
(2). Kum.PUSULURI RAMYASRI, D/o. Late. PUSULURI RAMU, aged about 27 years, Occ: House Hold,R/o.Plot No.13, Laxma Reddy Palem,Near Maytri Kuteer, Pedda Amberpet, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State-501 505.
**... Plaintiffs**
**AND**
(1). THE TAHSILDAR, ABDULLAPURMET MANDAL, Ranga Reddy District,Telangana State-501 505.
**(2). ALL CONCERNED**
**...Defendants**

**TO ALL CONCERNED**
Please take notice that the above suit filed by the Plaintiffs for DECLARATION OF LEGAL HEIRS that the Plaintiffs are LEGAL HEIRS/ SURVIVING LEGAL REPRESENTATIVES of the Deceased Late Sri. PUSULURI RAMU, S/o.Late. Sri. PUSULURI VENKATA SWAMY. who was expired/died on 13-09-2025. The above suit is posted to 19-12-2025 for your appearance. If any person or persons having any objections in respect of the above said claim, are hereby directed to appear either in person or through pleader with defense if any at 10-30 a.m on the above said date 19-12-2025 before the above said Hon'ble Court, failing which the matter will be heard and determined ex-parte.
**(BY ORDER OF THE HON'BLE COURT)**
**P.P.RAJU & ASSOCIATES**
Advocates
LIGH-489, H.B Colony,
Moula-Ali, Hyderabad-500 040.
**Cell No.9866456223**
COUNSEL FOR THE PLAINTIFFS.

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**
O.S. NO. 271 OF 2025
BETWEEN:
Smt. G. Sarojini …Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors … Defendants
To,
1. Sri. Kodali Ravi Kumar, S/o. Late K. Narsimha Rao, Aged about 49 years, Occ: Business H.No. 8-3-398, Yellareddyguda, Near BSNL office, Ameerpet, Hyderabad, Telangana. 500073

Whereas the above named plaintiff has filed a suit in O.S. No. 271 of 2025, along with IA No.481 of 2025 and IA No.482 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking a declaration that the plaintiff is the absolute owner and possessor of the schedule property bearing Municipal no.5-117/2(old) and 5-87/2(new), consisting of three shops constructed on a plot of land admeasuring 350 square yards and forming part of Sy. Nos. 9, 9/2 & 9/3 of Saroornagar village & Mandal, Rangareddy District, and for consequential injunctions and other reliefs. Whereas ordinary service of summons on you, the Defendant No.2, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.
You are therefore required to appear in person before the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025 at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.
//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. **L. Venkateshwar Rao, L. Prasad Rao,** Advocates,
Ameerpet, Hyderabad. Ph: 7780384061

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**
I.A. NO. 481 OF 2025
IN
O.S. NO. 271 OF 2025
BETWEEN:
Smt. G. Sarojini …Petitioner/Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors … Respondents/Defendants
To,
1. Sri. Kodali Ravi Kumar, S/o. Late K. Narsimha Rao, Aged about 49 years, Occ: Business H.No. 8-3-398, Yellareddyguda, Near BSNL office, Ameerpet, Hyderabad, Telangana. 500073

Whereas the above named petitioner/plaintiff has filed a I.A No.. 481 of 2025 in O.S. No. 271 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking an ad-interim ex parte injunction against the respondents from interfering in any manner with the petitioner's peaceful possession over the petition schedule property bearing Municipal no.5-117/2(old) and 5-87/2(new), consisting of three shops constructed on a plot of land admeasuring 350 square yards and forming part of Sy. Nos. 9, 9/2 & 9/3 of Saroornagar village & Mandal, Rangareddy District, and for other reliefs. Whereas ordinary service of summons on you, the Respondent No.2, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.
You are therefore required to appear in person before the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.
//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. **L. Venkateshwar Rao, L. Prasad Rao,** Advocates,
Ameerpet, Hyderabad. Ph: 7780384061

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**
I.A. NO. 482 OF 2025
IN
O.S. NO. 271 OF 2025
BETWEEN:

Smt. G. Sarojini …Petitioner/Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors … Respondents/Defendants
To,
1. Sri. Kodali Ravi Kumar, S/o. Late K. Narsimha Rao,Aged about 49 years, Occ: Business H.No. 8-3-398, Yellareddyguda, Near BSNL office, Ameerpet, Hyderabad, Telangana. 500073

Whereas the above named petitioner/plaintiff has filed a I.A No. 482 of 2025 in O.S. No. 271 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking an ad-interim ex parte injunction against the respondents from creating any third party interest by way of a conveyance deed or any other document over the petition schedule property bearing Municipal no.5-117/2(old) and 5-87/2(new), consisting of three shops constructed on a plot of land admeasuring 350 square yards and forming part of Sy. Nos. 9, 9/2 & 9/3 of Saroornagar village & Mandal, Rangareddy District, and for other reliefs. Whereas ordinary service of summons on you, the Respondent No.2, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.
You are therefore required to appear in person before the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.
//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. **L. Venkateshwar Rao, L. Prasad Rao,** Advocates,
Ameerpet, Hyderabad. Ph: 7780384061

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**
I.A. NO. 620 OF 2025
IN
O.S. NO. 271 OF 2025
BETWEEN:
Smt. G. Sarojini …Petitioner/Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors … Respondents/Defendants
To,
1. Sri. Kodali Ravi Kumar,S/o. Late K. Narsimha Rao, Aged about 49 years, Occ: Business H.No. 8-3-398, Yellareddyguda, Near BSNL office, Ameerpet, Hyderabad, Telangana. 500073

Whereas the above named petitioner/plaintiff has filed a I.A No. 620 of 2025 in O.S. No. 271 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking permission to bring on record the Certified Copy of Exhibit A-15 (Memo), which was filed and marked as an exhibit by Respondent/Defendant No. 3 herein, in O.S. No. 407 of 2024 on the file of the Hon'ble II Additional District Judge, Rangareddy District at L.B. Nagar, along with the Application filed under the RTI Act and the Reply given by the Public Information Officer. Whereas ordinary service of summons on you, the Respondent No.2, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.
You are therefore required to appear in person before the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.
//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. **L. Venkateshwar Rao, L. Prasad Rao,** Advocates,
Ameerpet, Hyderabad. Ph: 7780384061

**IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT LB NAGAR**
I.A. NO. 694 OF 2025
IN
O.S. NO. 271 OF 2025
BETWEEN:
Smt. G. Sarojini …Petitioner/Plaintiff
AND
Smt. Kodali Radhakrishna Jyothi & 2 Ors … Respondents/Defendants
To,
1. Sri. Kodali Ravi Kumar, S/o. Late K. Narsimha Rao,Aged about 49 years, Occ: BusinessH.No. 8-3-398, Yellareddyguda, Near BSNL office, Ameerpet, Hyderabad, Telangana. 500073

Whereas the above named petitioner/plaintiff has filed a I.A No. 694 of 2025 in O.S. No. 271 of 2025, before the Hon'ble V Additional District Court, Rangareddy District at LB Nagar, seeking permission to bring on record the Certified Copy of Exhibit A-2 (Legal Notice), Exhibits A-3 and A-4 (Postal Receipts and Postal Tracking Reports), Exhibit A-10 (Agreement of Sale dated 05.08.2022), and Exhibit A-11 (Receipt), which were filed and marked as exhibits by Respondent/Defendant No. 3 here in, in O.S. No. 407 of 2024 on the file of the Hon'ble II Additional District Judge, Rangareddy District at L.B. Nagar. Whereas ordinary service of summons on you, the Respondent No.2, could not be effected, The Hon'ble Court, by its order dated 11.11.2025 was pleased to order substituted service by way of paper publication and posted the matter to 10.12.2025.
You are therefore required to appear in person before the Hon'ble Court or through a duly instructed Counsel on 10.12.2025at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.
//BY THE ORDER OF THE COURT//
Date: 22.11.2025
M/s. **L. Venkateshwar Rao, L. Prasad Rao,** Advocates,
Ameerpet, Hyderabad. Ph: 7780384061

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి : టి.డబ్ల్యూ.జె.ఎఫ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే–టి.డబ్ల్యూ.జె.ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ హెచ్ యూ జే ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ అదనపు కలెక్టర్ కదిరవన్ పలనిని హెచ్‌యుజే కార్యదర్శి బి. జగదీశ్వర్ నేతృత్వంలో కలిసి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. అనంతరం మీడియాతో బసవ పున్నయ్య, రాంచందర్, ఇ. చంద్రశేఖర్, జగదీష్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువును మూడు నెలలకోసారి పొడగించడం సరైంది కాదని అన్నారు. స్టిక్కర్ విధానం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టలకు దాదాపు 40 వేల హెల్త్ కార్డు ఉన్నాయని, వాటిని కార్పొరేటర్, ప్రవైట్ ఆసుపత్రులు అనుమతించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై ఇటీవల దాడులు పెరిగాయని, వాటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా హెచ్‌యుజే–టి.డబ్ల్యూ.జె.ఎఫ్ కృషి చేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జె.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగ రఘు, మాణిక్ ప్రభు, రాష్ట్ర కార్యదర్శి ఈ. చంద్రశేఖర్, హెచ్‌యుజే వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, కోశాధికారి బి. రాజశేఖర్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చిట్యాల మధుకర్, సంయుక్త కార్యదర్శులు వంగాల రమేష్, కే. నర్సింహ, కార్యవర్గ సభ్యులు శ్రీధర్ మురహరి, కే. వెంకటస్వామి, టి. బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే మంజీరా పైప్‌లైన్ రోడ్డు పనులు పూర్తి చేయాలని బీజేపీ డిమాండ్




హఫీజ్ పెట్ ,మేజర్ న్యూస్ : మంజీరా పైప్‌లైన్ రోడ్డు పనులు సంవత్సరాలుగా అసంపూర్తిగా కొనసాగుతుండటంతో ప్రజలు మరియు వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హఫీజ్‌పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు జితేందర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మంజీరా పైప్‌లైన్ రోడ్ పనులు ఏళ్లుగా నత్తనడకన సాగుతున్నాయని, జీహెచ్‌ఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించడం వల్ల రోడ్డు పనుల్లో తీవ్ర జాప్యం ఏర్పడిందని అన్నారు. రోడ్డు విస్తరణకు నిధులు మంజూరైనప్పటికీ పనులు వేగం పుంజుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో కూడా బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి చందానగర్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందించినా పురోగతి లేకపోవడం దురదృష్టకరమన్నారు. అంతేకాకుండా హఫీజ్‌పేట్ డివిజన్‌లోని సమస్యలపై పలుమార్లు అధికారులను అప్రమత్తం చేసినా స్పందన లేకపోవడం విచారకరమని తెలిపారు. కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన కూరగాయల షెడ్లను లబ్ధిదారులకు కేటాయించకుండా వదిలేయడం వల్ల అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, దీనిపై అధికారులు ఏ చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆక్షేపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పరిష్కరించడంలో




విఫలమవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని రవికుమార్ యాదవ్ మండిపడ్డారు. పార్టీలు మారడంలో మాత్రం ఎమ్మెల్యే ముందుంటారని, కానీ ప్రజా సమస్యల పరిష్కారంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే అధికారులను ఉద్దేశించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు, డ్రైనేజీ, పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి పై వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, సత్యనారాయణ రాజు, కోటేశ్వరరావు, దేవాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, పవన్, రాజు, రంగారెడ్డి, బాబు రెడ్డి, పద్మ, సరోజ, శ్రీనివాస్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రిలోని మైక్రోబయోలాజీ విభాగంలో యాంటీమైక్రోబియల్ ఆవేర్‌నెస్ వారోత్సవాలు ప్రారంభం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రిలో మైక్రోబయోలాజీ విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ యాంటీ మైక్రోబియల్ ఆవేర్‌నెస్ వారోత్సవాలను శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ పాల్గొని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ. -1 డా. జయకృష్ణ,చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,ఐ.సి.ఓ. ఆర్.ఎం.ఓ. డా. సిద్ధిఖీలు,లాబోరేటరి ఇన్‌ఛార్జ్ జి.వి. పద్మజ, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా. సయీదా నాజీయా ఫాతిమా,డా. జి. ప్రీతి, డా. ఏ.కె.రాధిక,డా. శ్రీనివాస్‌తోపాటు క్వాలిటీ టీమ్,నర్సింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌ను కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడిగా నూతనంగా నియమించబడ్డ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడిగా నూతనంగా నియమించబడ్డ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ను గాంధీ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, కైలాష్ కుమార్, అనంతరం ఇరువురి భేటీలో పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.



# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుభాకాంక్షలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్‌ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడాలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ విజయం కాంగ్రెస్ పార్టీ పై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచింది" అని అన్నారు. నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, మారబోయిన సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షణీయ వెచ్చని నేస్తాలు వచ్చేశాయ్

## మొహమ్మద్ క్యాప్ మార్ట్‌లో అందుబాటులోకి



చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో దంచికొడుతున్న చలిని తట్టుకొనేందుకు వీలుగా ఉండే వెచ్చని ఆకర్షణీయమైన దుస్తులు మొహమ్మద్ క్యాప్ మార్ట్ లోకి వచ్చేశాయి. హైదరాబాద్ నగరంలోని మదీనా సెంటర్ లోనున్న శతాబ్దాల నాటి 'మహమ్మద్ క్యాప్ మార్ట్'లో శీతాకాల దుస్తుల కొత్త స్టాక్ వచ్చేసింది. అన్ని రకాల వినియోగదారులకు సరసమైన ధరల్లో లభించేలా రకరకాల ఆకర్షణీయమైన స్వెటర్స్ ఇతర శీతాకాల దుస్తులు అందుబాటులోనున్నాయని మొహమ్మద్ క్యాప్ మార్ట్ మేనేజింగ్ పార్టనర్ ఇలియాస్ బుఖారీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షోరూమ్ పిల్లలు, పురుషులు మఅన్ని వయసుల వారికి అనువైన బహుళ రంగులు, డిజైన్లు, పరిమాణాలలో శీతాకాలపు నిత్యావసర వస్తువులను విస్తృత శ్రేణిలో అందుబాటులోనున్నాయని తెలిపారు. కొత్తగా వచ్చిన స్టాక్ లో ఉన్ని స్వెటర్లు, జాకెట్లు, హ్యాండ్ గ్లోవ్స్, మఫ్లర్లు, ఉన్ని లోపలి దుస్తులు, క్యాప్లు, తోలు జాకెట్లు ఇతర శీతాకాలపు దుస్తులు ఉన్నాయని ఆయన తెలిపారు. ధరలు రూ. 350 నుండి రూ. 4,500 వరకు ఉంటాయి, వీటిని వినియోగదారులకు అనువైన బడ్జెట్ లో పొందవచ్చని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లేవారు ఐటీ నిపుణులకు ఈ సేకరణ అనువైనదని, దుకాణాన్ని సందర్శించి కొత్త శీతాకాలపు స్టాక్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇలియాస్ బుఖారీ తెలిపారు.

### ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా రోడ్డు పనులను చేపట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్ – మగ్దూం నగర్ మసీదు – పైపులైన్ రోడ్డు వరకు నూతనంగా నిర్మించనున్న రోడ్డు పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మగ్దూం నగర్ మసీదు నుంచి బీరప్ప నగర్ మీదుగా పైప్ లైన్ రోడ్డు వరకు నూతనంగా చేపట్టనున్న రోడ్డు నిర్మాణం ద్వారా అవుట్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు త్వరగా గమ్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'సీఎంఆర్ఎఫ్' పేదలకు ఓ వరం : మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యం తో బాధపడుతున్న పేదలకు 'సీఎం ఆర్ఎఫ్' ఓ వరమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మల్కా జిగిరి కి చెందిన చింతల వెంకటేశం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ మల్కాజి గిరి 140 డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, బాధితుడిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు దగ్గరకు తీసుకుని వెళ్ళారు. ఆయన రిఫర్ చేయడంతో, బాధితుడు సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేయగా, దీనిని పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. సంబంధించిన 'సీఎంఆర్ఎఫ్' చెక్ ను శుక్రవారం కొంపల్లిలోని తన నివా సంలో మైనంపల్లి హన్మంతరావు చేతుల మీదుగా లబ్ధిదారుడికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రజాపాలన ప్రభుత్వంలో సీఎం ఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న బాధితుల కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. అనారోగ్యానికి గురైన పేదలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనంప ల్లి హన్మంతరావు కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు వెంకటేశం మాట్లాడుతూ అనా రోగ్యంతో బాధపడుతున్న తన ధీనస్థితిని గుర్తించి, మెరుగైన వైద్య చికిత్స కోసం సహా యం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, ఇందుకు సహకరించిన మైనంపల్లి హన్మంతరావుకు వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మీ కాంత్ రెడ్డి, మల్కాజిగిరి.140 డివిజన్ అధ్య క్షుడు సంపత్ గౌడ్, నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, పార్థసారథి, రాజు, ఎగొండ చారి పాల్గొన్నారు.

# విశ్వ జనని అంజని !




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రగతి మహిళా సాంస్కృతిక సాహిత్య సంస్థ 3వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ సామాజిక సేవకురాలు పీవీపీ అంజనీ కుమారిని సంస్థ ఘనంగా సత్కరించింది.విశ్వ జనని పురస్కారం ప్రధానం చేశారు.సకల కళలను అంజనీ ప్రోత్సహిస్తారని ఆమె హృదయం కళల నిలయమని సంస్థ కీర్తించింది.అన్ని రంగాల్లో నిర్విరామంగా కష్ట పడే ప్రతిభావంతుల కే సంస్థ గుర్తించి అవార్డులు ఇస్తుందని సంస్థ నిర్వాహకులు తెలిపారు.సుధా కృష్ణం రాజు సంస్థ వ్యవస్థాపకులు ఈ వేడుకను నిర్వహించారు.

# టి.జి.టి.ఎ. హైదరాబాద్ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎం. ప్రేమ్‌కుమార్

## –జిల్లా కార్యదర్శి బాలశంకర్‌లు ఏన్నిక



ఎం. ప్రేమ్‌కుమార్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,టిజీటీఏ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ తహశిల్దార్స్ అసోసియేషన్ (టిజీటీఏ) హైదరాబాద్ జిల్లాకు జరిగిన ఏన్నికల్లో జిల్లా నూతన అధ్యక్షులుగా ఖైరతాబాద్ మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్,జిల్లా కార్యదర్శిగా బహదూర్‌పురా మండల తహసిల్దార్ బాలశంకర్ ఏన్నికైన నేపథ్యంలో గురువారం నూతనంగా ఏన్నికైన ఎం. ప్రేమ్‌కుమార్‌ను, బాల శంకర్‌ల నుకల్సి పుష్పగుచ్చం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ ఆదేశాలమేరకు తు.చ.తప్పకుండా తమవంతు అసోసియేషన్‌కు విధిగా సేవలు అందిస్తానని,తమను అసోసియేషన్ జిల్లాకు అధ్యక్షులుగా,జిల్లా కార్యదర్శిగా ఏన్ను కోవడంలో ఎంతో సహకారం అందించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాకలకు,రాష్ట్ర కార్యవర్గానికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.



కె. బాలశంకర్,కార్యదర్శి,హైదరాబాద్ జిల్లా టీజీటీఏ

# నవీన్ యాదవ్‌ను కలిసి అభినందించిన మధురానగర్ సంక్షేమ సమితి నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన శాసన సభ్యులు వల్లాల నవీన్ యాదవ్‌ను వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఘన విజయం సాధించి, నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా నవీన్ యాదవ్‌ను వారు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందేలా చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహకారం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి కార్యవర్గంతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురు తేజ్ బహదూర్ జయంతి ఆహ్వానం పత్రికను ఎమ్మెల్యే పద్మారావుకు అందించిన గురుద్వార్ కమిటీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి గురుద్వారా సాహెబ్ ప్రభంధాక్ కమిటీ సభ్యులు శుక్రవారం సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తో సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ నెల 25వ తేదీన నిర్వహించే గురు తేజ్ బహదూర్ జయంతి బైసఖి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆయనను ఆహ్వానించారు. వారికి పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సిక్కుల కార్యకలాపాల్లో తాము భాగస్వాములవుతూ వారిని ప్రోత్సహిస్తున్నామని పద్మారావు గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ్ నేత రామేశ్వర్ గౌడ్‌తో పాటు గురుద్వారా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్‌సింగ్, రంజిత్ సింగ్, పింకి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కోసం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కరీంనగర్ నుండి సంక్రాంతి సీజన్ కోసం ఈ జంట నగరానికి చేరింది.నగర ప్రజలకు బసవన్న ( శివుని వాహనం) ఆశీస్సులు అందించేందుకు..భుక్తి కోసమూ..వచ్చామని ఈ దంపతులు తెలిపారు.రోజుకు ? 200 వస్తాయని..సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎర్ర రాజశేఖర్ హత్యపై సమగ్ర విచారణ జరగాలి : కే వీ పీ ఎస్




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఎస్ వీ కే లో ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ కిడ్నాప్ హత్య సజీవ దహనంపై సిట్టింగ్ జడ్జీతొ సమగ్ర విచారణ జరిపించాలని వక్తలు కోరారు.స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కులాంతర వివాహ రక్షణ చట్టంచేయాలని కోరారు.బాధిత కుటుంబానికి50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ భార్య వాణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు.

## టిజిటిఎ హైదరాబాద్ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన మహ్మద్ నయీముద్దీన్‌ను సత్కరించిన వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా కమిటీకి జరిగిన ఏన్నికల్లో జిల్లా కోశాధికారిగా ఏన్నికైన నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్‌ను శుక్రవారం తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా జిల్లా కోశాధికారి మహ్మద్ నయీముద్దీన్‌ను వర్కల సత్యనారాయణ శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. నూతన జిల్లా కోశాధికారి మహ్మద్ నయీముద్దీన్‌నుకల్సి శుభకాంక్షలు తెలిపిన వారిలో నాంపల్లి మండల సీనియర్ అసిస్టెంట్ నరేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్, సర్వేయర్ శేషుకుమార్,జూనియర్ అసిస్టెంట్లు ఆశోక్ జ్యోతి,వైష్ణవి, వి.ఆర్.ఓ.లు శివ, శేఖర్,బాల్‌రాజ్ ఇతర సిబ్బంది ఉన్నారు.

# 'అడ్వకేట్స్ అసోసియేట్స్' కార్యాలయం సందర్శన






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సాయిరాం థియేటర్ సమీపంలో ఇటీవల ప్రారంభమైన 'న్యాయ సన్నిహిత లా ఛాం బర్స్ అడ్వకేట్స్ అండ్ అసోసియేట్స్ ' కార్యాలయాన్ని శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సందర్శించా రు. ఈ సందర్భంగా కార్యాలయంలో అందు బాటులో ఉండే న్యాయ సేవలు, ప్రజలకు సులభంగా న్యాయం అందించే విధానంపై ఎమ్మెల్యే, అడ్వకేట్లతో చర్చించారు. ప్రజలకు న్యాయ సహకారం చేరువ చేసే లక్ష్యంతో ఇలాంటి లా ఛాంబర్స్ ఏర్పాటు కావడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు వంశీ కృష్ణ, అరుణ్ కుమార్, ఆదిత్య, వంశీ, శ్రీనివాస్ రాజా, బీఆర్ ఎస్ నాయకులు బద్దం పరశు రాంరెడ్డి, జేఏసీ వెంకన్న, మేకల రాముయా దవ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మండలి చిన్న యాదవ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సాల్మన్ టు హిలస.. లులులో సీఫుడ్ ఫెస్ట్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లిలోని లులు హైపర్ మార్కెట్ లో సీఫుడ్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. లులు గ్రూప్ ఉత్తర్ ప్రదేశ్, ఢిల్లీ, తెలంగాణ రీజియన్ డైరెక్టర్ జయకుమార్ గంగాధరన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు 10 రోజుల పాటు ఈ సీఫుడ్ ఫెస్ట్ జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నగర

**అందుబాటులో 60 రకాలకు పైగా ఉత్పత్తులు**
**ఈ నెల 30 వరకు నిర్వహణ**

ప్రజలకు మరిన్ని సీఫుడ్ రుచులు అందించాలనే లక్ష్యంతో దీన్ని నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 60 కి పైగా రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. చేపలు, రొయ్యలు, లాంటి సముద్ర ఉత్పత్తులతో చేసిన కూరలు, మ్యారినేటెడ్ ఐటెమ్స్, బిర్యానీ, స్నాక్స్ కూడా ఉంటాయన్నారు. స్థానికంగా ప్రసిద్ధి చెందిన వంటకాలతో పాటు ఇండియన్, చైనీస్, కాంటినెంటల్ వెరైటీలు కస్టమర్లకు దొరుకుతాయని వెల్లడించారు. మాల్ రీజనల్ మేనేజర్ మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ.. ఈ ఫెస్టివల్ లో సాల్మన్ ఫిష్, లాబ్ స్టర్, హిలస, సీర్, బ్లాక్ కింగ్, షార్క్, రెడ్ స్నాపర్ చేపలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు. ఇదే కాకుండా ప్రసిద్ధి చెందిన చెఫ్ లతో లైవ్ కుకింగ్, వేలంపాట సైతం ఏర్పాటు చేశామన్నారు. సరసమైన ధరల్లోనే వినియోగదారులకు అందిస్తున్నామన్నారు. ప్రతి రోజు కొత్త రకం ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని కస్టమర్లు,హైదరాబాద్ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## శ్రీ అయ్యప్పట్విన్ సిటి చిప్పింగ్ గోవా యనియన్ అసోసియేషన్ ఎన్నికల్లో ఫాల్గుణ రావు ప్యానల్ విజయం

కూకట్ పల్లి మేజర్ న్యూస్,శ్రీ అయ్యప్పట్విన్ సిటి చిప్పింగ్ గోవా యనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్నికలు లో ఫాల్గుణ రావు విజయం సాధించారు. వారి ప్యానల్ సభ్యులతో కలిసి ఎల్లం నాయుడు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ ని కలిశారు. వారిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నమ్మకంతో గెలిపించిన వారికి చేదోడువాదోడుగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగాలని అన్నారు. వారికి ఏ విషయంలోనైనా తాము అండగా ఉంటామని అన్నారు. విజయం సాధించిన అధ్యక్షులు వారి పానల్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. విజయం సాధించిన ప్యానల్ సభ్యుల అధ్యక్షుడిగా ఫాల్గుణ రావు ప్రధాన కార్యదర్శి సివకల జోగారావు, ఉపాధ్యక్షులుగా సిరిపురం ఖగేశ్వరరావు , తమిరి విష్ణు, కొంచాడ కామరాజు, ముల్లి కమల్ హసన్, పద్ద వాసు, బెవర ఖగేశ్వర్ రావు, కాశి చిన్నారావు స్వామి, రామకృష్ణ స్వామి. భీమా రావు, కొర్ర గణపతి, ఎ. చిన్నయ్య, ఆర్. రాజు



స్వామి, బి. దాలి నాయుడు, బి. షణ్ముఖ రావు, జి. తిరుపతి రావు, మల్లేష్, ఎ.గిరి, బి. చిన్నారావు తదితరులు పాల్గొన్నారు

# బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు మౌనం బాధాకరం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మనుషుల ఉచకోతకు పాల్పడుతుంటే, సుప్రీం కోర్ట్ మౌనంగా ఉండడం బాధకరమని, ఇప్పటికైనా బూటకపు ఎన్‌కౌంటర్లపైన న్యాయ వ్యవస్థ సుమోటోగా స్వీకరించి సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. బూటకపు ఎన్ కౌంటర్లను తక్షణమే నిలిపివేసి,మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బూటకపు ఎన్ కౌంటర్ల కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టనున్నట్టు వెల్లడించారు. 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తానని ప్రకటించిన కేంద్ర మంత్రి అమిత్ షా, ముందుగా దేశంలో ఉన్న అవినీతిని, నిరుద్యోగాన్ని, పాకిస్తాన్ తీవ్రవాదాన్ని అంతం చేస్తామని సవాల్గా తీసుకోవాలని హితువుపలికారు.మావోయిస్టులను బిజెపి ప్రభుత్వం బూటకపు ఎన్ కౌంటర్ల ద్వారా చంపడాన్ని ఖండిస్తూ బూటకపు ఎన్కౌంటర్ల వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో వామపక్ష, రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజా సంఘాలు, పౌర హక్కుల ప్రతినిధులు హైదరాబాద్,లోయర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. “ఎన్ కౌంటర్ల న్ని ప్రభుత్వ హత్యలేననని,కగార్ ఆపరేషన్ వ్యతిరేకంగా పోరాడాలని, ఎన్ కౌంటర్ల ను ఆపాలని, అటవీ సంపదను కాపాడాలని” ప్లకార్డలను ప్రదర్శిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పనిచేస్తూ , కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే తాము దేశ ద్రోహులమా?,లేదా ప్రజాధనాన్ని, ఖనీజ సంపదను కూలగొట్టే పాలకులు, వేల కోట్ల రూపాయాలకు ఎదిగే అంబానీలు, అదానీలు దేశ భక్తులా అని నిలదీశారు. మావోయిస్టులను చంపినంత మాత్రానా సమస్య పరిష్కారం కాదన్నారు. బూటకపు ఎన్ కౌంటర్ల పట్ల చాలా మంది మూగ వేదనకు ప్రతీకగా తాము నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఎన్ కౌంటర్ల ను ప్రశ్నించినందుకు తనపైన బిజెపి,ఆర్ ఎస్ ఎస్ అనుకూల, సోషల్ మీడియాలో స్పందిస్తూ, తనను కూడా చంపాలంటూ పోస్టులు పెడుతున్నారన్నారు. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ తరహా ప్రజలే మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని కూనంనేని హెచ్చరించారు. టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామిక స్వభావానికి బూటకపు ఎన్ కౌంటర్ల ఒక గొడ్డలిపెట్టు లాంటిదన్నారు. కార్పొరేట్ శక్తులకు కేంద్రం మితిమిరిన లాభాలను కల్పిస్తుందని, దీనిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా? అని మండిపడ్డారు. రాజ్యాంగానికి, చట్టానికి విరుద్ధంగా బూటకపు ఎన్ కౌంటర్ల చేసినందుకు అధికారులపైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ మాట్లాడుతూ మావోయిస్టులను చంపేస్తామనడమే రాజ్యాంగం, చట్టానికి వ్యతిరేకమని మండిపడ్డారు. మనుషులను చంపే అధికారం కేంద్రానికి ఎవరిచ్చారని నిలదీశారు. కేంద్రం వెంటనే కగార్ ఆపరేషన్ నిలిపివేసి,ఎన్ కౌంటర్ న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసి కార్యదర్శి వర్గ సభ్యులు సాదినేని వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ దేశంలో మావోయిస్టులు లేకుండా చూడడం కాదని, ముందుగా దేశంలో అవినీతి ఆకలి లేకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎం.ఎల్. మాస్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశఃలో హత్యాకాండను. మానవ వేటను కొనసాగిస్తోందని మండిపడ్డారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం, చట్టం ప్రకారం ప్రాణాలు తీసే అధికారం రాజ్యానికి లేదన్నారు. ఒక కేంద్ర మంత్రిగా మావోయిస్టులను చంపేస్తామనడం ఏ రాజ్యభాషా అని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్ అవుతారా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత కమ్యూనిస్టులు, ప్రజా తంత్ర వాదులు, ప్రజాస్వామిక వాదులు, పౌర సమాజంపైన ఉందన్నారు. హైకోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ ఎన్ కౌంటర్ల తీరుపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఖనీజాలుకలిగిన 16వందల ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వం కేవలం ఒకరూ పాయికే అప్పగించిందన్నారు. ప్రొఫెసర్ లక్ష్మణ్, ఎస్ నాయకులు మురహరి, సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, సిపిఐ(ఎం.ఎల్.)చంద్రన్న గ్రూప్ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ ప్రశ్నించే వారికి పౌర సమాజం మద్దతుగా నిలువకపోతే, భవిష్యత్తులో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నిస్తే ఇంట్లోనే ఎన్ కౌంటర్ల జరిగే ప్రమాదం పొంచివుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి.నరసింహ అధ్యక్షత వహించగా, సిపిఐ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, ఆర్.అంజయ్య నాయక్, చాయాదేవి,నేదునూరి జ్యోతి, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, ఉప కార్యదర్శి ఎం.నర్సింహ, సిపిఐ(ఎం.ఎల్.)న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు చలపతి రావు, పిఒడబ్ల్యు నాయకురాలు సంధ్య, సిపిఐ(ఎం.ఎల్.)న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు కె.గోవర్ధన్, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు కౌటికె విఠల్

**భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ**



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : భారతీయ జీవిత బీమా ఎల్ఐసి ఏజెంట్ కౌటికె విఠల్ తన పాలసీదారుల పట్ల గౌరవాన్ని చూపుతూ వారి జన్మదినోత్సవాలను ప్రత్యేకమైన సామాజిక కార్యక్రమలతో జరిపే పద్ధతిని అలవాటు చేసుకోవటం గొప్ప విషయం అని భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు., సీల్వెల్ కార్పొరేష న్ అధినేత బండారు సుబ్బారావు జన్మదినోత్సవం సందర్భంగా ప్రఖ్యాత భారతీయ జీవిత బీమా సంస్థ ఏజెంట్ కౌటికె విఠల్ ఆధ్వర్యంలో 600 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యనారాయణ పాల్గొని అన్నదాన కార్యక్రమాని ప్రారంభించారు. అనంతరం సత్య నారాయణ మాట్లాడుతూ.. 40 ఏళ్ల సేవా చరిత్రలో పాలసీదారుడి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విఠల్ వద్ద ఇన్సూరెన్స్ తీసుకున్న ప్రతి పాల సీదారుడు సంతోషంగా, ఆరోగ్యం గా 100 సంవత్సరాలు జీవించాలి అనే తపన ఆయనలో ఉందని పేర్కొన్నారు. కౌటికె విఠల్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌటికె కావ్య , పుణ్యలింగే శ్వర స్వామి దేవాలయం, అనాధాశ్రమ చైర్మన్ గట్టు శంకర్, లియాఫీ అధ్యక్షుడు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నవ్య నాటక సమితి ఆద్యుడు దివంగత వేమరాజు నరసింహారావు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21: నవ్య నాటక సమితి ఆద్యుడు స్వర్గీయ వేమరాజు నరసింహారావు ఆదర్శప్రాయులని నవ్య నాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ కుమార్ తెలిపారు. నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 50వ అఖిల భారత సంగీత నృత్య పోటీలకు వేమరాజు విజయ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేమరాజు నరసింహారావు క్రమశిక్షణ, సమయపాలన, నిస్వార్థమైన సేవాగుణం వల్లే 67 సంవత్సరాలుగా నవ్య నాటక సమితి వర్ధిల్లుతోందని పేర్కొన్నారు. ప్రతిభకు పట్టం కట్టడం, భారతీయ శాస్త్రీయ సంగీత నృత్య రీతుల్లో యువ, ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించి జాతీయ సమైక్యతకు సంస్కృతిక రంగం ద్వారా కృషి చేయడమే ముఖ్య ఉద్దేశంతో 1961 నుండి జాతీయ స్థాయిలో అఖిల భారత సంగీత నృత్య పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం ఆంధ్రనాట్యం గురువులు సాత్విక పెన్నా, స్రవంతిలను సమితి సభ్యులతో కలిసి సత్కరించారు. నృత్యగురువు నిష్టల సుధామాల, సింగరాజు లక్ష్మి కళాకారులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ పి. ఇందిరా హేమ, యు. హెచ్. సత్యవాణి, ఆర్.ఎన్. సుధారాణి, టి. అపూర్వ స్వాతి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని, అందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## 'రంది వద్దు ఉద్యోగాలొస్తాయి': కే.ఉపేందర్‌రెడ్డి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'రంది వద్దు ఉద్యోగాలొస్తాయని' నిరుద్యోగ విద్యార్థులకు భరోసా ఇచ్చారు హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కే.ఉపేందర్‌రెడ్డి. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. "గత బీఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యిచూపడం వల్లే కాంగ్రెస్‌ను గెలిపించామని, 2యేళ్లు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు వేయడం లేదని, జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదని"–నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేసారు. "ఇంకా మూడేళ్ళుటైం ఉందని, సీఎం రే వంత్‌రెడ్డి నిరుద్యోగులకు తప్పకా న్యాయం చేస్తాడని ఉద్యోగాలొస్తాయని చదువుపై విద్యార్థులు శ్రద్ధ చూపాలని"– చైర్మెన్ కే.ఉపేందర్‌రెడ్డి విద్యార్థులకు నచ్చచెప్పారు. వక్తృత్వ,వ్యాసరచన , ముగ్గుల పోటీల్లో విజేతలకు సంస్థ బహుమతులను అదనపు కలెక్టర్ కదిరవన్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.2,46,500 సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 6 చెక్కులను లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపెట్ మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, కుంటి నాగరాజు, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, నిజాంపేట్ మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, నాయకులు బైండ్ల గోపాల్, సద్దాం, సాంబయ్య, మధు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం హుడా గ్రౌండ్‌లో వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ (ఎగ్జిబిషన్)

### ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు – వస్తువులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం గణేష్ టెంపుల్ – రైతు బజార్ రహదారిలోని హుడా ఓపెన్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా కాలనీల వాసులను ఆకట్టుకుంటుంది. మేళాలో చేనేత వస్త్రాలు, బ్రాండెడ్ దుస్తులు, వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సరికొత్త స్టాక్‌తో ఎగ్జిబిషన్‌లోని వస్త్రాలు వనస్థలి వాసులను ఆలరిస్తున్నాయి. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావ ర్క్ శారీస్, హ్యాండ్‌బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర అందమైన, నాణ్యమైన వస్తువులు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు.

## సరిలేరు కింగ్ కోఠి వైద్యులకు ...

### - వైద్యులను అభినందించిన సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఓ మహిళ పిత్తాశయం నుంచి 120 రాళ్లు తొలగించి ప్రాణాలు కాపాడిన సంఘటన కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిలో శుక్రవారం చోటుచేసుకుంది. జనరల్ సర్జన్ డాక్టర్ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం . చంద్రాయన్ గుట్ట ప్రాంతానికి చెందిన జనఫ్ సుల్తానా (30) గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుంది. గురువారం మళ్లీ తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో ఆమె కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రికి రాగా, ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి పిత్తాశయంలో 120 రాళ్లు ఉన్నట్లు గుర్తించారు. శుక్రవారం సర్జన్ హెచ్ ఓ డి డాక్టర్ బాలరాజు, జనరల్ సర్జన్ డాక్టర్ వెంకటేష్ , అనస్థీషియా బృందంతో కలిసి మహిళకు లాపరోస్కోపిక్ ద్వారా కోలిసిస్టెక్టమీ (పిత్తాశయం తొలగింపు) ఆపరేషన్ నిర్వహించి 120 రాళ్లు, పిత్తాశయాన్ని తొలగించారు. ప్రస్తుతం మహిళ కోలుకుంటుందని , ఇలాంటి కేసులు అరుదుగా ఉంటాయని ఆయన చెప్పారు. ఈ సర్జరీకి ప్రైవేట్ లో అయితే సుమారు మూడు లక్షల ఖర్చు అవుతుందని చెప్పారు. ఈ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించిన సర్జన్ డాక్టర్ వెంకటేష్ బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన లు ఈ సందర్భంగా అభినందించారు.

## ఆదం నేతృత్వంలో కార్యకర్తలతో సమావేశం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పార్టీ మూడో సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రజా సేవ కార్యక్రమాలు, మరియు ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చేసే చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజలతో మరింత దగ్గరవడం సేవా కార్యక్రమాలు వేగవంతం చేయడం, యువత భాగస్వామ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యం.

## గాంధీనగర్‌లో ఎమ్మెల్యే పర్యటన!



ముషీరాబాద్ మే జెర్ న్యూస్ : గాంధీనగర్ డివిజన్లోని హనుమాన్ టెంపుల్ వెనుక సైడ్ 12 లక్షల వ్యయంతో రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎం రాకేష్ కుమార్, కార్యదర్శి పోతుల శ్రీకాంత్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, ముఠా నరేష్, ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, గడ్డమీద శ్రీనివాస్, ఆనంద్, వంశి, రవి గుప్తా, జిహెచ్ఎంసి డి గీత, ఏఈ సలాముద్దీన్, సూపర్వైజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ 14న మెగా రెసోఫాస్ట్ నగరంలో అతిపెద్ద ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి, వారికి మార్గదర్శనం చేయడానికి రెసోనెన్స్ గ్రూప్ డిసెంబర్ 14న హైదరాబాద్‌లో అతిపెద్ద ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష 'మెగా రెసోఫాస్ట్' నిర్వహించనున్నట్లు ప్రకటించింది. మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పరీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పరీక్షను నగరంలోని 50కు పైగా కేంద్రాల్లో నిర్వహించనున్నారు. 5వ తరగతి నుంచి 11వ తరగతి వరకు విద్యార్థులు దీనికి అర్హులు. ప్రతిభ కనబరిచిన వారికి రూ.100 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లు, టాప్ ర్యాంకర్లకు 100 ట్యాబ్‌లు అందజేయనున్నారు. జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఈ పరీక్ష విద్యార్థుల బలాలు, ప్రతిభను గుర్తించి వారికి విద్యా ప్రయాణంలో దిశనిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, విద్యార్థి కేంద్రిత బోధనా విధానాలతో ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీయడం తమ లక్ష్యమన్నారు.

## అభివృద్ధి పనులు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అడిక్‌మెట్ డివిజన్‌లో అచ్చుతరెడ్డి మార్గ్‌లో డ్రైనేజీ పైప్‌లైన్‌పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. బీఆర్ఎస్ స్థానిక నేతలతో పాటు బస్తీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOUR CIVIL JUDGE/ AT: HYDERABAD**

O.S. NO. 4728 OF 2025

Between :

1. Smt Battaloo Bhagyamma W/o Late B.Bikshapathi, Aged about 59 years, Occ: House hold, 2. Smt C. S.Devi D/o late B.Bikshapathi, And W/o C. S.Parvathai Aged about 43 years, Occ: Household, R/o Prashnth Nagar Colony, Old Alwal, secundrabad-500010. 3. Smt Jalapally Kavitha D/o Late B.Bikshapathi W/o J.Ramu, Aged about 39 Years, 4. Mr Battaloo Trimallesh S/o Late B.Bikshapathi, Aged about 35 Years, Occ: Business 5. Battaloo shivaiah S/o Late B.Bikshapathi, Occ: Business, Aged about 40 Years, (Plaintiff No.1 and 3 to 5 are R/o Risala Bazar, Bolarum, secundrabad-500010

... plaintiff No.1 to 5

AND

1. T. Saritha D/o Late B.Bikshapathi, W/o T.mallesh,Aged about 36 Years, Occ: House hold R/o 1403, Risala Bazar, Bolarum, secundrabad-500010

Defendant No.1

2. Tasildhar Khairtabad, Khairtabad, Mandal, Hyderabad.District-500004. .Defendant No.2

3. To All Concerned. ...Defendant No.3

NOTICE to Defendant No.3

ALL OTHER CONCERNED

The general public hereby take notice that the above O.S.NO 4728/2025 filed by the above Plaintiff's to declare the legal heirs/Legal status for late B.Bikshapathi died on 05-03-2002 due to ill-health he died at NIMS Hospital at Punjagutta, Hyderabad,leaving behind the legal hair/Legal status for plaintiff No 1 to 5 and Defendnat No. 1 . So who ever having any objections or claims over the said issue may appear before the above said court on 09-12-2025 at 10:30 AM either in person or through an Advocate, otherwise the matter will be decided on merits according to law.

//BY ORDER OF COURT //

**P.KRISHNA,** ADVOCATE' S
H.NO: 9-33/III floor, Lingala complex,Dilsuhnagar main Road,Hyderbad-500060.CELL : 9885355250

**IN THE COURT OF V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS, AT:HYDERABAD**

O.S.No.4594 OF 2025

Between:

1. SMT. BAKI LAKSHMI&THREE OTHERS ...PLAINTIFFS

A N D

1. Tahsildar, SHAIKPET Mandal, Hyderabad district
2. All concerned ..DEFENDANTS

To,
All Concerned,

NOTICE

Take notice that the plaintiffs have filed a suit for declaration to declare them as legal status as the legal hairs of late BAKI NARAYAN, who died on 17-03-2025and said case is posted to 08-12-2025 for any objections of general public. If anybody has objection, they may appear before the said court on 08-12-2025 at 10-30 AM, either in person or through lawyer, failing which matter will be decided on merits and material documents on record.

//BY ORDER OF THE COURT//

Dated: 21-11-2025

**S. MANIK RAO,** Advocate,
Off:Villa No.11, Pavani Harmoni Community, Velly View, Bndlagudajagir, Hyderaba -86 Hyderabad.

# ప్రభుత్వం నిధులు విడుదల చేయక ఇబ్బందులు

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్ నగర్,మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు విడుదల చేయడం లేదని..అందువల్ల అభివృద్ధి పనులు జరగక ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు.సనత్ నగర్ డివిజన్ లోని ఫతేనగర్ ఫ్లైఓవర్ వద్ద రూ.30 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాహనదారులు,ప్రజల ఇబ్బందులను గుర్తించి రోడ్లను విస్తరిస్తున్నాం అన్నారు.ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ కోసం స్థల సేకరణలో భాగంగా గుర్తించిన ప్రాపర్టీలకు సంబంధించి ఉన్న అడ్డంకులను కూడా పరిష్కరించి సీసీ రోడ్డు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.స్థానికులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అమీర్ పేట,సనత్ నగర్,బేగంపేట,బాలనగర్,కూకట్ పల్లి,బోయిన్ పల్లి తదితర ప్రాంతాలకు ఎక్కువగా ఫతే నగర్ ఫ్లై ఓవర్ నుండి రాకపోకలు సాగిస్తుంటారని పేర్కొన్నారు.ఫ్లై ఓవర్ ఇరుకుగా మారడంతో తరచు ట్రాఫిక్ నిలిచిపోతుందని తెలిపారు.ఈ సమస్య పరిష్కారం కోసం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధులు విడుదల చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.వెంటనే పనులు చేపట్టి ప్రజల సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్



కొలన్ లక్ష్మి,సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,జిహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్,డీఈ సందీప్,హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి,ఎలెక్ట్రికల్ ఏడీ వంశీ కృష్ణ,వాటర్ వర్క్స్ డీజీఎం శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ సురేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ గౌడ్,కరుణాకర్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,ఖలీల్,ఫాజిల్,కరీం లాలా,రాజేష్ ముదిరాజ్,శేఖర్,నోమాన్, జమీర్,పుష్పలత,పద్మ తదితరులున్నారు.

# సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటింటికి చేర్చాం

## పేదలను ఆదుకొనేందుకు నిరంతరం శ్రమిస్తాం

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ఇంటికి తమ వంతు సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 22 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నాధి ద్వారా మంజూరైన రూ.సుమారు 8 లక్షల మేరకు విలువచేసే చెక్కులను శుక్రవారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రజలు తమ సమస్యల కు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని అన్నారు. పేదలకు వైద్య సేవలు అందించేందుకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని తెలిపారు. కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసూరి సునీత, బీఆర్ఎస్ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, అధికారులు, నేతలు పాల్గొన్నారు.

# మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బోర్డు డైరెక్టర్ల ఎన్నికకు 36 మంది 52 నామినేషన్లు దాఖలు

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఏన్నికలకు ఈనెల 19వ తేదినుంచి నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. ఈ ఏన్నికలకు సంబంధించి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నామినేషణ్లు స్వీకరిస్తున్నట్లు ,శుక్రవారంవరకు మొత్తం 36 మంది అభ్యర్థులు మొత్తం 52 సెట్ల నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ప్రక్రియ ఉదయం 11.00 గంటలనుంచి మధ్యాహ్నం 3.00 గంటలవరకు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నందు నామినేషన్లు వేయవచ్చుని,ఈనెల 22వ తేది నామినేషన్లు వేసేందుకు చివరి తేదిఅని ఆమె తెలిపారు. నామినేషన్లు వేసే అభ్యర్థులు ఏన్నికల నిబంధనలకు అనుగుణంగా సంబంధిత ఫారాలను పూర్తి వివరాలతతో పూర్తిచేసి,సమర్పించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో స్పెషల్ ఏగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ జ్యోతి, లా ఆఫీసర్ శ్రీధర్,డి.సి.ఓ. ప్రసన్న,జిల్లా కో-ఆపరేటివ్ కార్యాల అధికారులు సుమలత,ఎం.డి. అజర్ యాఖుబ్,మహేష్ బ్యాంకు అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సామాజిక తెలంగాణ సాధన జాగృతి లక్ష్యం

- కొందరి తెలంగాణ కాదు అందరి తెలంగాణ కావాలి
- పేదలను కొట్టి పెద్దలను కాపాడుతున్నట్లుగా హైడ్రా చర్యలు
- ఎల్బీనగర్ జాగృతి జనం బాట కార్యక్రమంలో కల్వకుంట్ల కవిత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన, తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ బావుట లాగా పండుగలను ముందుకు తీసుఉవెల్లింది తెలంగాణ జాగృతి, పోరాడి సాధించుకున్న తెలంగాణ లో యువత అభ్యున్నతి కోసం స్కిల్ డెవలప్ సెంటర్లు ఏర్పాటు చేసి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. తెలంగాణ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా హోదా సాధించింది తెలంగాణ జాగృతి. బిసిలకు రిజర్వేషన్లు రావాలని కోరింది ఆనాడు తెలంగాణ జాగృతి. అసలు తెలంగాణ జాగృతి లేకుండా ఏ ఉద్యమం సాగలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఉద్ఘాటించారు. జాగృతి జనం బాట కార్యక్రమం శుక్రవారం ఎల్బీనగర్‌కు చేరుకుంది. అందులో భాగంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని సురభి అలైట్‌లో ఏర్పాటు చేసిన మేధావుల సమావేశంలో ఆమె పాల్గొని మేదావులతో పలు చర్చలు జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ జనం బాట కార్యక్రమంలో ఎక్కడికి వెళ్లిన ప్రజా సమస్యలు తాండవిస్తున్నాయని, ఏ నియోజకవర్గం చూసినా గుంతల రోడ్లేనన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తున్నామని ప్రజా ప్రతినిధులు గొప్పలు చెప్పుకుంటున్నారని కాలనీ ఎక్కడా చూసినా ప్రజా సమస్యలే తాండవిస్తున్నాయన్నారు. ముఖ్యంగా శేరిలింగంపల్లిలో చెరువుల కబ్జాపై ఆమె స్పందిస్తు అక్కడి ప్రజా ప్రతినిధే స్వయంగా కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. అసలు హైడ్రా ఏం చేస్తుందని, పేదలను కొట్టి పెద్దలను కాపాడే విధంగా హైడ్రా పని తీరు ఉందని ఆమె మండి పడ్డారు. పలు ప్రాంతాల్లో ఉన్న పేదల బస్తీలు, పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. స్వయంగా ముఖ్యమంత్రి సోదరుల భూముల కోసమే ట్రిబుల్ అర్ అలైన్‌మెంట్లను పదే పదే మార్చి పేద రైతుల కు అన్యాయం చేస్తున్నారని, ఈ విషయంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఉత్తరం రాసి రైతులకు న్యాయం జరిగేలా చేస్తానన్నారు. అవసరమైనే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని కవిత పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలి కానీ అన్యాయం జరగవద్దని ఆమె అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర యువజన అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దూగుంట్ల నరేష్ ప్రజా ప్రతి, రంగారెడ్డి జిల్లా అద్యక్షులు పాండరంగారెడ్డి, రాము యాదవ్, రామ్‌కోటి అర్చన, లావణ్య, కోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్‌తో ఎమ్మెల్యే గాంధీ సమావేశం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శుక్రవారం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ జీహెచ్ఎంసీ కమిషనర్ %=.ఎ%. కర్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ కమిషనర్‌తో విస్తృతంగా చర్చించారు. శేరిలింగంపల్లి పరిధిలో జరుగుతున్న హెచ్-సిటీ ప్రాజెక్టులు, ఎస్ఎన్‌డీపీ నాలాల విస్తరణ పనులు వేగవంతం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయడంలో ఎక్కడా రాజీ పడబోమని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లి అధిక మొత్తంలో నిధులు ఆమోదం పొందేలా కృషి చేస్తానని గాంధీ తెలిపారు.అదేవిధంగా రోడ్ల పునరుద్ధరణకు నిధులు వెంటనే విడుదల చేయాలనీ,మట్టి రోడ్లు ఉన్న ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి చేయాలనీ,కాలనీల్లో స్ట్రీట్ లైట్ల (విధి దీపాలు) లోపాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు



తలెత్తుతున్నందున వెంటనే మరమ్మతులు, నూతన దీపాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు.కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కోరారు.ఈ విషయాలపై కమిషనర్ %=.ఎ%. కర్ణన్ సానుకూలంగా స్పందించారు. మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, రోడ్ల నిర్మాణం సహా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# మనసురాబాద్‌లో బిజెపి నాయకుల సమావేశం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో డివిజన్ బిజెపి నాయకులు నిర్వహించిన సమావేశంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్న సమయంలో, ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొంతమంది వ్యక్తులు ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి ఉద్దేశపూర్వకంగా నిరాధార ఆరోపణలు చేస్తూ, ఉద్రిక్తత రగిలించడానికి ఇంకా ప్రయత్నిస్తున్నారని మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ బిజెపి నాయకులు మాట్లాడుతూ అక్రమ నిర్మాణం, లంచం, వైన్ షాప్ వంటి మాటలు జతచేసి పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం సృష్టించిన కల్పిత కథనాలతో మన్సూరాబాద్ కార్పొరేటర్ ను టార్గెట్ చేయడం, ప్రజల్లో అవిశ్వాసం పెంచడానికి తప్పుడు ప్రచారం పైనే ఎమ్మెల్యే, ఆయన వర్గం ఆధారపడటం మంచి పద్ధతి కాదన్నారు. శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్వహించే సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే ఎన్నోసార్లు వచ్చారు కదా అక్కడ ఏముందో తెలియదా కావాలని ఎమ్మెల్యే వైన్ షాప్ అని ప్రాపగండ సృష్టిస్తే స్థానిక కాలనీ ప్రజలు అది వైన్ షాప్ కాదని శానిటరీ బాత్ స్టూడియో అని స్వయంగా స్థానిక వాసులు వివరణ చెబితే వారిని చెంచాలని సంబోధిస్తూ వారి మధ్య కలహాలు రేపే విధంగా వాస్తవాలకు విరుద్ధమైన మార్ఫింగ్స్, ఎడిటింగ్స్ కథనాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ఇవన్నీ ఎమ్మెల్యే, ఆయన వర్గం చేసే రాజకీయ అవివేకానికి పరాకాష్ట అని అన్నారు. ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని కప్పిపుచ్చుకోవడానికి, ఎమ్మెల్యే వర్గం తప్పుడు కథనాలు సృష్టించి కార్పొరేటర్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. అయ్యప్ప మాల ధారణ వేసుకొని ఆయన ప్రాపర్టీలోకి చొరబడి కార్పొరేటర్ ముందుకు వచ్చి మొబైల్ తో వీడియో తీసి స్థానికంగా ఉద్రిక్త వాతావరణం సృష్టించి భయభ్రాంతులకు గురి చేయడం పోలీస్ శాఖ వారు సముదాయించి చెబుతున్న ఎమ్మెల్యే అనుచరులు వినకపోవడం పై మండిపడ్డారు. మన్సూరాబాద్ లో కొన్ని ఏళ్ల నుండి రాజకీయాలు చూస్తున్నామని చిన్న, పెద్ద మర్యాద లేకుండా అగౌరవంగా కించపరుస్తూ సంబోధించటం ఎమ్మెల్యే ఆయన అనుచరులకు ఏం బుద్ధి నేర్పిస్తున్నట్టు, ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కార్యాలయం నుండి తప్పుడు సమాచారాలు చేరవేస్తూ మార్ఫింగ్స్, ఎడిటింగ్స్ చేస్తూ నిత్యం సోషల్ మీడియాలో పనీపాట లేకుండా మన్సూరాబాద్ కార్పొరేటర్ పై అసత్య ఆరోపణలు చేయడం సరైన పని కాదన్నారు. ఎమ్మెల్యే వల్లే డివిజన్‌లో ఉద్రిక్త వాతావరణం అదే సమయంలో, నిరాధార ఆరోపణలు, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కాలనీ ప్రజల్లో తప్పుదారి పట్టించే ప్రయత్నాలు వల్ల మన్సూరాబాద్‌లో ఉద్రిక్తత ఎమ్మెల్యే వర్గం వల్లే పెరుగుతోందని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. డివిజన్ లో ఈ రెండు సంవత్సరాలలో దాదాపు 18 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ప్రజల అభివృద్ధి, భద్రత కోసం మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముందుంటాడని ఆయన పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఇకనైనా ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులు బుద్ధి మార్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి, ముత్యంరెడ్డి, మొరిశెట్టి సంతోష్, దామోదర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, సాయిరాం గౌడ్, యంజాల జగన్, కడారి యాదగిరి, శ్రీనివాస్, జయతేజ, పుట్ట వెంకట్, గోపి యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆద్యంతం భక్తిశ్రద్ధలతో సాగుతున్న స్వాముల పాదయాత్ర

అమీర్ పేట,మేజర్ న్యూస్:శబరి గిరీశ మహా పాదయాత్ర సేవా సమితి ఆధ్వర్యంలో గత 22 రోజులుగా అయ్యప్ప మాలధారులైన స్వాములు శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు.ఆద్యంతం భక్తి శ్రద్ధలతో ముందుకు సాగుతున్నారు.ఈ విషయమై గురుస్వాములు మాట్లాడుతూ హైదరాబాద్ లో నవంబరు 1 నుంచి ప్రారంభమైన తమ యాత్ర శుక్రవారానికి తమిళనాడు సరిహద్దులోకి చేరిందన్నారు.అక్కడ బ్రహ్మ ముహూర్తంలో అయ్యప్ప స్వామికి పూజలు చేశామన్నారు.స్వాముల ఆరోగ్యం, క్షేమం, శబరిమల దర్శన యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక ప్రార్థనలు జరిపామన్నారు.స్వాముల కోసం శబరి గిరీశ మహా పాదయాత్ర సమితి ప్రత్యేక ఏర్పాట్లను చేస్తోందన్నారు.వారికి కావాల్సిన ఆహారం, త్రాగునీటిని,విశ్రాంతి ఏర్పాట్లను నియమాలకు అనుగుణంగా సమకూరుస్తోందన్నారు.మరింత ఉత్సాహంతో,అయ్యప్ప స్వామి నామ స్మరణతో యాత్రను ముందుకు సాగిస్తున్నామని వెల్లడించారు.పూజా



కార్యక్రమంలో గురుస్వాములు సోములు యాదవ్,బుచిబాబు,బాలూ యాదవ్, నాగరాజు,బబులు గౌడ్,స్వాములు పవన్,టి.నాగరాజు తదితరులున్నారు.

# ఏడేళ్ల బాలుడికి విజయవంతమైన లాప్రోస్కోపింగ్ సర్జరీ

హైదరాబాద్, మేజర్ న్యూస్: గాంధీ ఆసుపత్రి పీడియాట్రిక్ సర్జరీ విభాగం, ప్రొఫెసర్ అండ్ డా. కె. నాగర్జున నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అక్నేపల్లి గ్రామానికి చెందిన 7 సంవత్సరాల బాలుడు అఖిల్, రవి సూరా కుమారుడిపై, ప్రభుత్వ సంస్థలో మొదటి బాల్య ల్యాపరా స్కోపిక్ స్ప్లీనెక్టమీని విజయవంతంగా నిర్వహించింది. అఖిలకు 3 నెలల వయసులోనే హెరిడిటరీ స్ఫెరోసైటో సిస్గా నిర్ధారణ అయింది. ఆయనను ఎంజీఎం ఆసుపత్రి, వరంగల్ నుంచి భారీ స్ప్లిన్ పెరుగుదల, జాండిస్ మరియు తీవ్రమైన రక్తహీనత లక్షణాలతో, ప్రతి 7-10 రోజులకు రక్త మార్పిడి అవసరం ఉన్న పరిస్థితిలో గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. హెరిడిటరీ స్ఫెరోసైటోసిస్ వంటి హిమటోలాజికల్ వ్యాధుల్లో, రక్తస్రావ ప్రమాదం అధికంగా ఉండటం మరియు ఓపెన్ సర్జరీకి మారాల్సిన అవసరం రావొచ్చన్న నేపథ్యంలో, ల్యాపరాస్కోపిక్ స్ప్లీ నెక్టమీ అత్యంత క్లిష్టమైన మరియు నైపుణ్యం అవసరమైన శస్త్రచికిత్స. ఈ క్లిష్టత మరియు అధిక శస్త్రచికిత్స వ్యయాల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇది అరుదుగా నిర్వహించబడుతుంది. గాంధీ ఆసుపత్రి పీడియాట్రిక్ సర్జరీ విభాగం ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు కూడా అధునాతన, సురక్షిత శస్త్రచికిత్స లను ఉచితంగా అందిస్తూ, క్లిష్టమైన శస్త్రచికిత్సలు అందరికీ చేరువ చేస్తోంది. ఈ మినిమల్ ఇన్వేసివ్ పద్ధతి వల్ల నొప్పి తగ్గడం, ఊపిరితిత్తుల మరియు ఇన్ఫెక్షన్ సంబంధిత సమస్యలు తగ్గడం, వేగవంతమైన కోలిక, అతి తక్కువ మచ్చలు వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఈ శస్త్రచికిత్సను నిబద్ధత గల శస్త్రచికిత్స బృందమైన డా. కె. నాగర్జున, డా. మనోజ్ కుమార్, డా. విష్ణు వర్ధన్ రెడ్డి, డా. పవన్ రావు, డా. అశ్రిత్ రెడ్డి, డా. హర్ష మరియు డా. సాజిద్ విజయవంతంగా పూర్తి చేశారు. అనస్థీషియా విభాగం నుండి ప్రొఫెసర్ డా. ఆవుల మురళి మరియు డా. బభిత గొప్ప సహకారం అందించారు. ఓటీ సిబ్బందిలో సిస్టర్ అరుణ మరియు వార్డ్ సిబ్బందిలో సిస్టర్ సువర్ణ నేతృత్వం అమూల్యమై నది. తమ నిరంతర మద్దతుకు మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎన్. వాణి, ఆసుపత్రి పరిపాలనకు బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం ఒక గర్వకార ణమైన మైలురాయిగా నిలిచింది. ప్రతి అవసరమైన బాలుడికి ప్రపంచ స్థాయి చికిత్సను అందించాలన్న గాంధీ ఆసుపత్రి పీడియాట్రిక్ సర్జరీ విభాగం కట్టుబాటు సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.

## వెంకటేశ్వర నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి : తలారి ప్రేమ్ కుమార్



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 21) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో సిసి రోడ్ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్. ఆయన శుక్రవారం బి జె యం సి. ఏ ఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ కిరణలతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... వెంకటేశ్వర నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో సిసి రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. కాలనీలో ప్రజలు రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజిఎంసి అధికారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమావేశం..!!



హెూటల్ అభినందన గ్రాండ్లో జరిగిన బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో బర్ల మనీ మంజరి సగర కి బీసీ జాయింట్ యాక్షన్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా బీసీ మహిళ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్గా నియామక పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు బీసీ సంఘం నాయకులు మహిళా సంఘం నాయకురాలు విద్యార్థి సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు ఓయు జెఎసి నాయకులు ప్రొఫెసర్రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ తదితరులు పాల్గొన్నారు ముషీరాబాద్ మేజర్ న్యూస్

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇవ్వండి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎన్నో ఏండ్లు గా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇవ్వాలని కోరుతూ మనసురాబాద్ డివిజన్ లోని నీ పేదలు శుక్రవారం కందుకూరు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. వారికి గిరిజన అభివృద్ధి సేవా సంస్థ అధ్యక్షుడు కండల వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ఆయన వెంట మారయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా బిజెపి నాయకులు మధుకర్‌గౌడ్ జన్మదిన వేడుకలు
### శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మధుకర్‌గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు బిజెపి నాయకులు, అభిమానులు మధుకర్‌గౌడ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు వాసు చౌదరి మధుకర్‌గౌడ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం జాగృత సంఘ శతాబ్ది పుస్తకాన్ని బహుకరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి శ్రీనివాసరావు, బిజెపి సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, రాజేష్‌బాబు, ఎఫ్‌సిఐ కాలనీ అధ్యక్షుడు ఆది నర్సింహ్మారావు, దుర్గా ప్రసాద్, కంచి ప్రభాకర్, శ్రీనివాస్‌చారి, రాజేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

# డివైడర్‌ను ఢీకొన్న ఆటో.. వ్యక్తి మృతి

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆటో డివైడర్ను ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మారెడ్డి పాలెం కు చెందిన నిమ్మల సింహాద్రి (49) శుక్రవారం ఉదయం ఆటో తీసుకొని పెద్ద అంబర్పేట్ వైపు వెళుతుండగా డివైడర్ను ఢీకొని కింద పడ్డాడు. దీంతో స్థానికులు కుటుంబ సభ్యులకు ఫోన్ చేయగా వారు ఇక్కడికి చేరుకొని ఆస్పత్రికి తరలించేందుకు ఏర్పాటు చేస్తుండగా అప్పటికే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధి పనులు

● నిధులు మంజూరు చేయాలి ● జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి నిలిచిపోయిందని, గత ప్రభుత్వంలో మంజూరైన పనులను కూడా పూర్తి చేయలేని దుస్థితి నెలకొందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి నియోజకవర్గం అభివృద్ధి పనులకై వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గం పరిధిలోని తొమ్మిది డివిజన్లలో సమస్యలు రోజు రోజుకు పేరుకుపోతున్నాయని, నిధుల మంజూరు విషయంలో జోనల్ కమిషనర్ కూకట్ పల్లి నియోజకవర్గంపై చిన్న చూపు చూడటం సరికాదన్నారు. ఇతర ప్రాంతాలకు ఎక్కువ నిధులు ఇచ్చి తొమ్మిది డివిజన్లు ఉన్న కూకట్ పల్లి కి మాత్రం తక్కువ నిధులు కేటాయించడం బాధాకరమన్నారు. నిధులు లేక రోడ్లు, నాలాలు, శ్మశానవాటికల అభివృద్ధి నిలిచి పోయిందని సత్వరం పనులు చేపట్టాలని కోరారు. గడిచిన ప్రభుత్వంలో మంజూరైన పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్నా ముందుకు సాగకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా స్పందించిన జోనల్ కమిషనర్ సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జెడ్సీ ని కలిసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ ఉన్నారు.

# సందడి. .!!



ఉల్లాసంగా లైబ్రరీ వేడుకలు వారం పాటు చిక్కడపల్లి లైబ్రరీ లో జరిగాయి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## వినియోగంలో ఉన్న పార్కును కబ్జా చేసేందుకు చూసిన వ్యక్తులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి

### కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పురం కాలనీలో వినియోగంలో ఉన్న శ్రీ ఛత్రపతి శివాజీ పార్కును అక్రమంగా కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి రిజిస్ట్రేషన్ లను వెంటనే రద్దు చేయాలని బిఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీ వాసులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. శ్రీపురం కాలనీలో సుమారు 5 వేల గజాల స్థలాన్ని పార్కు కోసం, కొన్ని కోట్ల కమిటీ హాల్ కోసం, క్రీడా ప్రాంగణం కోసం స్థలాలను వదిలి పెట్టడం జరిగిందని, అందులో భాగంగా పార్కు స్థలంలో ప్రభుత్వం నుంచి లక్షల రూపాయలు వెచ్చించి పార్కు స్థలమును అభివృద్ది చేయడం జరిగిందని కార్పోరేటర్ తెలిపారు. అట్టి స్థలాన్ని కొంతమంది వ్యక్తులు వనస్థలిపురం ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ తో కలిసి అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ సమస్యను కాలనీ వాసులు తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే రాష్ట్ర సంబందిత మంత్రి వర్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి ఈటెల రాజేందర్‌ల దృష్టికి తీసుకువెళ్లి ఉన్నతాధికారులకు విషయాన్ని వివరించడం జరిగిందన్నారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసినందుకు రిజిస్ట్రార్ సస్పెండ్ కావడం జరిగిందని, త్వరలోనే రిజిస్ట్రేషన్ పత్రాలను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారని కార్పోరేటర్ వివరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి, ఎంపిలకు కార్పోరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ముత్యంరావు, మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సికందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, పాండురంగం, వెంకట్‌రెడ్డి, రాజేందర్, వెంకట్‌రమణారెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ బిల్లులు తగ్గించేందుకు నూతన విద్యుత్ ఉపకారణాలను అందుబాటులోకి తెస్తున్నాం

### భారత్ స్మార్ట్ సర్వీసెస్ స్టార్టప్ సంస్థ సి ఈ ఓ శికందర్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కరెంట్ బిల్లులు తగ్గించేందుకు, విద్యుత్ ఉపకారణాలను అందుబాటులోకి తెచ్చినట్టు భారత్ స్మార్ట్ సర్వీసెస్ స్టార్టప్ సంస్థ సి ఈ ఓ శికందర్ రెడ్డి తెలిపారు. ఇండస్ట్రీస్, ఇండ్లల్లో విద్యుత్ అదా చేసేలా తమ స్మార్ట్ డివైజ్ తమ ఉత్పత్తుల ను వాడటం వల్ల విద్యుత్ ను అదా చేయడం తో పాటు పర్యావరణ రక్షణలో పాటు పడాలన్నారు. అయిదు రాష్ట్ర ల డిస్కమ్ లతో కలిసి పనిచేస్తున్నాం అన్నరు. భారతదేశం లో వ్యాప్తగానాగ్ 5 కోట్ల బిల్లులను సేవ్ చేశామన్నారు. అమీర్పేట్ మెట్రో స్టేషన్ లో భారత్ స్మార్ట్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో క్లయిమేట్ యోధ పేరుతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.విద్యుత్ ఆధా చేయడం తెలంగాణ విజన్ 2047 నెట్ జీరో అచీవ్ చేసేందుకు ప్రతి ఒక్కరు విద్యుత్ అదా చేసి పర్యావరణ రక్షణలో భాగం కావాలన్నారు. రాష్ట్ర పరిశ్రమాల్లో, గృహ లో తమ స్మార్ట్ డివైజ్ ఉపయోగిస్తూ..ప్రతి నెల 25 లక్షల్లు బిల్లులు సేవ్ చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఒరిస్సా, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మహారాష్టర్ తమ సర్వీస్ అందిస్తున్నట్టు తెలిపారు. టాటా పవర్ తో అనుసంధానం అయి విద్యుత్ అదా చేసే సర్వీస్ లను అందిస్తున్నాం అన్నారు. ప్రతి ఒకరి గృహలో విద్యుత్ తో నడిచే ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం పెరిగిందని, కరెంట్ బిల్లులు తగ్గించే దుకు ఇలాంటి స్మార్ట్ డివైజ్ లను వాడాలని కోరారు సంస్థ నిర్వాహకు లు. ఈ సందర్బంగా సాండ్ ఆర్ట్ ద్వారా విద్యుత్ ఆదా, పర్యావరణ రక్షణ పై ప్రధారణ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది.

## 2047 తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో విద్య స్కిల్స్ ఉపాధి రంగాలకు పెద్దపీట–రాష్ట డిప్యూటీ సి.ఎం.భట్టివిక్రమార్క

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్లో విద్య,నైపుణ్యాలు,ఉపాధికి పెద్దపీట వేస్తున్నామని, తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలని,ఆ ఇంజన్‌ను ముందుకు నడిపేది జేఎన్టీయు అని రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం జెన్టీయు డైమండ్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి,ప్రసంగించారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా సావనీర్‌ను ఆవిష్కరించి,పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మాట్లాడుతూ గత 60 ఏళ్ళలో లక్షలాది మంది ఇంజనీర్లు,ఆవిష్కర్తలు, పరిపాలకులు,స్వప్నదృష్టులను తీర్చిదిద్దిన ఈ పవిత్ర స్థలంలో నిలబడి మాట్లాడడం ఒక ఆపూర్వమైన ఆనందంఅని ఆయన చెప్పారు. జేఎన్టీయు సంస్థకు భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరు ఉండడం ఎంత ఓ సార్థకమైందన్నారు. 1965లో నాగార్జునసాగర్‌లో ఇంజనీరింగ్ కాలేజ్‌గా ప్రారంభ ంఅయి,1972లో దేశ మొదటి సాంకేతిక విశ్వవిద్యాలయంగ్గా ఏదిగి,నేడు 100 ఏకరాల కూకట్‌పల్లి క్యాంపస్‌గా జెఎన్‌టియు ప్రపంచ ఖ్యాతిని పొందిందన్నారు. జెఎన్‌టియు ఆ కలను మాత్రమేకాదు,దానిని అధిగమించి అనేక విజయాలను సాధించిందని, గన్‌ఫౌండ్రి,మాసబ్‌ట్యాంక్‌నుంచి ఎ ఏన్,క్వాంటమ్ టెక్నాలజీ,గగ్లోబల్ ఇన్నోవేషన్‌వరకు జెఎన్‌టియు ప్రస్థానం దేశ చరిత్రలో లిఖించదగిన గొప్ప సాహసోపేతమైన అధ్యాయంఅని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. జెఎన్‌టియుకి సంబంధించిన ప్రస్థానాన్ని ఒక సామెతద్వారా వివరించారు. సిలికాన్ వాలీలో ఒఒక రాయి విసిరితే అది ఇటాలియన్ లేదా జెఎన్‌టియు అలూమ్నిమీద పడుతుందన్నారు. సర్కార్ ప్రతినిధిగా నేను రాళ్లు విసరమని చెప్పలేను,కాన ఆ గణాంకం మాత్రమే వాస్తవమని జెఎన్‌టియు విద్యార్థుల ప్రస్థానం గురించి చతురోక్తులతో సభికులను నవ్వించారు. ఇస్రోనుంచి గూగుల్‌వరకు,డి.ఆర్‌డి.ఓనుంచి తెస్లావరకు ,పబ్లిక్ సెక్టార్ నాయకత్వం నుంచి డీప్–టెక్ స్టార్టపక్‌లవరకు జెఎన్‌టియు భారతదేశాన్ని ముందుకు నడిపించిన తరాలను సృష్టించిందన్నారు. జెఎన్‌టియు ఒక విశ్వవిద్యాలయం మాత్రమేకాదని, అది ఒక జాతీయ ఆస్తి అని ఆయన గుర్తు చేశారు. జెఎన్‌టియు కింద ప్రస్తుతం215 కాలేజీలు,3.5 లక్షల విద్యార్థులు జెఎన్‌టియు కుటుంబంలో వ్యాప్తిని తెలియజేస్తుందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో టెక్నికల్ ఏడ్యుకేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఐ.టి.ఐ.ను అడ్వాన్స్,ట్రైనింగ్ సెంటర్లుగా ఆప్‌గ్రేడ్ చేస్తున్నామని, ఇండ్రస్టీ 4.0 యుగానకి యువతను సిద్ధం చేస్తున్నామన్నారు. 65 ఐ.టి.ఐ.లను ఇప్పటికే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని, రాష్ట్రంలో మొత్తం 104 ఐ.టి.ఐ.లను అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి రాష్ట్ర యువతను ఉపాధి కల్పిస్తున్నామన్నా. జెఎన్‌టియు న్యాయమైన సమస్యలైన భూమి లీజ్ సమస్యల పరిష్కారం,లీజ్ రెంట్,ప్రాపర్టీ ట్యాక్స్ మినహాయింపు,ఇన్‌ఫ్రాస్టక్చర్ పునరుద్ధరణకు రూ.800 కోట్లు వీటన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందన్నారు. ఈ రాష్ట్రాన్ని నిర్మించడంలో ఈ దేశాన్ని సేవించడంలో ముందుండే ఒక గొప్ప సంస్థను నిర్మించినందుకు అధ్యాపక వర్గానికి, పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు,జెఎన్‌టియు వి.సి. కిషన్‌కుమార్‌రెడ్డి,హయ్యర్ ఏడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, యూనివర్సిటీ రెక్టార్ విజయ్‌కుమార్,రిజిస్టర్ కె. వేంకటేశ్వర్‌రావు,ఉననతాధికారులు కృష్ణ ఆదిత్య,గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు సర్వే పనుల నిలుపుదలకై ఎమ్మెల్యేకు రైతుల వినతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): కడ్తాల్ మండలం ఏక్వాయిపల్లి , మర్రిపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి తమ పంట పొలాల మధ్యగుండా ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 330 అడుగుల వెడల్పు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు సర్వే పనులు నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా తమకు ఉన్న కొద్దిపాటి పంట పొలాల్లో ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మిస్తే తమ కుటుంబాలు రోడ్డునపడతాయని వారు ఎమ్మెల్యేతో వాపోయారు. ఈ మేరకు ఎక్వాయిపల్లి, మర్రిపల్లి గ్రామాల రైతులకు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ పేద, మధ్యతరగతివర్గాలకు చెందిన రైతులమైన మాకు ఎలాంటి సమాచారమివ్వ కుండ, భూసేకరణ విధి విధానములు తెలుపకుండ అధికారులు సర్వేపనులు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు తెలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవచూపి ప్రభుత్వాన్ని ఒప్పించి తమ భూముల మధ్యనుండి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు సర్వే పనులను నిలుపుదల చేయించాలని వారు ఎమ్మెల్యే కసిరెడ్డిని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో ఎక్వాయిపల్లి, మర్రిపల్లి గ్రామపంచాయతిలకు చెందిన రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలి

కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 21): ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మాణం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులైన చేవెళ్ల ఇంద్రమ్మ, దోరేపల్లి మంజుల ఇండ్ల స్లాబ్ నిర్మాణపు పనులను ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలో 68 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వాటిలో 43 ఇండ్లు రూఫ్ లేవల్ వరకు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మరో 25 ఇండ్లు స్లాబ్ వరకు నిర్మాణాలు పూర్తి అయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో జరుగుతుండడంతో, లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో వెంట వెంటనే డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. బేస్‌మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు, రూఫ్ లేవల్ వరకు పూర్తి కాగానే మరో లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మాణం పూర్తి కాగానే ఒక లక్ష 40 వేలు, మరో 60 వేలు ఈజిఎస్ ద్వారా, ఇల్లు పూర్తి కాగానే మరో లక్ష రూపాయలు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యులు కావలి యాదయ్య, పంచాయితి కార్యదర్శి సురేఖ, శ్రీలక్ష్మి నర్సింహస్వామి దేవాలయ కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, చిట్యాల శ్రీనివాస్, తులసి, బి నరేందర్, వెంకటేష్, మల్లేష్, శివకుమార్, యాదగిరి, రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.